చురుకుగా రుతుపవనాల

# కదలిక

కేరళలో విస్తారంగా వర్షాలు

విరిగిపడుతున్న కొండచరియలు

ఆరు జిల్లాల్లో ఎల్లోఅలర్ట్ జారీ



తిరువనంతపురం,జూన్1: కేరళ తీరాన్ని నైరుతి రుతుపవనాలు తాకిన రెండ్రోజులకు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాయి. దీంతో పలు జిల్లాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయి. దక్షిణ కేరళలో కొండచరియలు విరిగిపడటం, చెట్లు కూలడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. గంటల తరబడి కురుస్తున్న వర్షాలకు కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లోని హై-రేంజ్ ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తు న్నాయి. త్రిసూర్ జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మిగతా 2లో..

## లోక్‌సభలో 12 సీట్లు గెలుస్తాం

సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్1: సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 12సీట్లు గెలుస్తున్నాం...నాలుగు కేంద్ర మంత్రి పదవులు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం లోక్ సభ ఎన్నికల సుదీర్ఘ పక్రియ ముగియడంతో సర్వే సంస్థలు తమ ఎగ్జిల్ పోల్స్ వెల్లడించాయి. లోక్ సభ ఎన్నికల్లో గెలుపు ఎవరిది..ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి..రాష్టాల్ర వారీగా ఎగ్జిల్ పోల్స్ సంస్థలు తమ సర్వే రిపోర్టులను చెబుతు న్నాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. తెలంగాణలో కాంగ్రెస్ కు అధిక సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు.

తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ ఆదివారం, 02 జూన్ 2024 పేజీల్-12

# నిఘా నీడన..

## లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌నకు ఏర్పాట్లు

## కౌంటింగ్ కేంద్రాల దగ్గ[illegible]సీ కెమెరాలతో నిఘా

## కౌంటింగ్ కేంద్రాలవం[illegible] నాలుగంచెల భద్రత

- ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లకు అనుమతిలేదు
- లెక్కింపుకోసం పదివేల మంది సిబ్బంది వినియోగం
- మీడియా సమావేశంలో వివరాలు తెలిపిన వికాస్ రాజ్
- హైదరాబాద్ పరిధి ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు
- హైదరాబాద్, సికింద్రబాద్ పరిధిలో 16 కౌంటింగ్ కేంద్రాలు
- కంటోన్మెంట్ ఉపఎన్నిక ఓట్లు 17 రౌండ్లలో లెక్కింపు
- కౌంటింగ్ కేంద్రాలవద్ద మూడంచెల భద్రత ఏర్పాటు
- నిజాం కాలేజీలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్



హైదరాబాద్,జూన్1: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌నకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర సీసీ కెమారాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలకు.. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి మే 13న ఎన్నికలు నిర్వహించగా... జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించే ఏజంట్లకు సెల్‌ఫోన్ లకు అనుమతి లేదన్నారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద మిగతా 3లో..

## గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

లారీని వేగంగా ఢీకొన్న స్కార్పియో

ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం

గద్వాల,జూన్1: జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున ఎర్రవల్ల చౌరస్తాలోని పెట్రోల్ పంపు వద్ద జాతీయ రహదారిపై కారు, లారీ ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కర్నూలు దవాఖానకు తరలించారు. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నుంచి హైదరాబాద్ వస్తుండగా మిగతా 2లో..



## జానా, కెకెలతో పొన్నం భేటీ

ఉద్యమం నాటి సంగతులపై చర్చ

హైదరాబాద్,జూన్1: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డితో పాటు కేశవరావుతో మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి, మాజీ ఎంపీ రాజయ్య ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో నాటి పోరాటాలను జానారెడ్డి , కేశవరావుతో కలిసి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. ఉదయం, సాయంత్రం రెండు పూటలా వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఉదయం పరేడ్ గ్రౌండ్ లో.. సాయంత్రం ట్యాంక్ బండ్ పై వేడుకలు జరగనున్నాయి. ఆవిర్భావ వేడుకలకు

మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అటకెక్కించే కుట్రలు



- సమగ్ర విచారణ జరగకుండా చేస్తున్నారు
- సరిగ్గా విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్ జైలుకే
- విచారణ జరగకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు
- బండి సంజయ్ లేఖ తీవ్ర ఆరోపణలు
- తెలంగాణ చిహ్నంలో చార్మినార్ తొలగించాల్సిందే
- మేం ఇందుకు ఎప్పుడూ పోరాడుతూనే ఉంటాం

బిజెపి జాతీయ కార్యదర్శి బండి సంజయ్

హైదరాబాద్,జూన్1: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ రాశారు. కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగకుండా అటకెక్కించే కుట్రలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలపై విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లక తప్పదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం మిగతా 2లో..

## చురుకుగా రుతుపవనాల

# కదలిక

మొదటిపేజీ తరువాయి..

దీంతో కేరళలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ సెంట్రల్ జిల్లా త్రిసూర్, ఉత్తర జిల్లాలైన మలప్పురం, కోజికోడ్‌లకు శనివారం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇడుక్కి, పాలక్కాడ్, వాయనాడ్‌లకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించగా, ఆరు జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రానున్న 24 గంటల్లో రెడ్ అలర్ట్ జారీ చేసిన ప్రాంతాల్లో 20 సెం.మీ కంటే భారీ వర్షపాతం నమోదవుతుందని అధికారులు తెలిపారు. ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ప్రాంతాల్లో 11 సెం.మీ నుండి 20 సెం.మీ వరకు వర్షం కురుస్తుందని.. ఎల్లో అలర్ట్ జారీ చేసిన ఏరియాల్లో 6 సెం.మీ నుంచి11 సెం.మీ వర్షపాతం నమోదవుతుందని చెప్పారు. ఇడుక్కిలో కొండచరియలు విరిగిపడటంతో ఇళ్లు, వాహనాలు దెబ్బతిన్నాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.పంటలు ధ్వంసమయ్యాయని వెల్లడించారు. 'ఇంత భయంకర పరిస్థితిని ఎన్నడూ చూడలేదు. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. బండరాళ్లు జారీ కిందకు పడ్డాయి. చెట్లు ఎగిరి మాపైకి వస్తున్నట్లు అనిపించింది' అని ఓ గ్రామస్థుడు భయానక అనుభవాన్ని గుర్తు చేసుకున్నాడు. కొండ ప్రాంతంలో నివాసముంటున్న ఓ ఇంటిపై రాళ్లు పడ్డాయి. కుటుంబ సభ్యులు అప్రమత్తం కావడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. అనంతరం వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదకర తొడుపుజా-పులియన్మల రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు కోరుతున్నారు.

# నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

మేయిన్ పేజీ తరువాయి..

గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ ఉత్సవాలకు గవర్నర్ రాధాకృష్ణన్‌ను సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు స్వయంగా ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా రావాలని సోనియాను ఆహ్వానించినా ఆమె రాక అనుమానమని అంటున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జూన్ 2న ఉదయం పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ సందర్భంగా జయజయే తెలంగాణ గీతాన్ని సిఎం రేవంత్ జాతికి అంకితం చేయనున్నారు. కళాకారులు, కవులు, ఉద్యమకారులను సన్మానించానున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం 2014 నుంచి 2023 దాకా పదేండ్లలో ఒక్కసారి కూడా ఉద్యమకారులను ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానించలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనాలని ఉద్యమకారులందరికీ ఆహ్వానం పంపించింది. కలెక్టర్ల ద్వారా ఆహ్వానాలు వెళ్లాయి. ఆవిర్భావ వేడుకల్లో ఆదివారం ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల కవాతు ఉంటుంది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్నివాల్, లేజర్ షో లాంటి కార్యక్రమాలతో పాటు ఫుడ్, గేమింగ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు సీఎం రేవంత్, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సోనియా రావడం లేదని తెలుస్తోంది. అంతకంటే ముందే ఈ అంశం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సోనియా ఆహ్వానాన్ని బీజేపీ నేతలు తప్పుబట్టారు. అయితే తెలంగాణ దేవత అయిన సోనియాను ఎందుకు ఆహ్వానించకూడదని ప్రశ్నించారు అధికార పార్టీ నేతలు. చివరికి వ్యక్తిగత కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయ్యింది. జూన్ 2న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెట్టి సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆవిర్భావ వేడుకలకు సోనియాను ఆహ్వానించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన భేటీలో కేబినెట్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఢిల్లీకి వెళ్లి ముఖ్య అతిథిగా రావాలంటూ ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే ఈ వేడుకలకు సోనియా గాంధీ హాజరు కావడం లేదని ఏఐసీసీ తెలిపింది. అనారోగ్యం కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు చేసుకున్నట్లు పేర్కొంది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఆదివారం సోనియా గాంధీ తెలంగాణకు రావాల్సి ఉంది. వైద్యుల సూచన మేరకు తెలంగాణ పర్యటనకు రాలేకపోతున్నట్లు వెల్లడించారు. తెలంగాణ 10 ఏళ్ల ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాజ్ భవన్ వెళ్లి రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు రావాలని గవర్నర్‌కు సీఎం, డిప్యూటీ సీఎం పూల బోకే ఇచ్చి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్నాయి. దీంతోపాటు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పోలీసులు ప్రకటించారు. ఈ ఆంక్షలు శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి 12 గంటల వరకు కొనసాగుతాయని వెల్లడించారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆయన్ను ఆహ్వానించారు. రాష్ట్రావతరణ వేడుకల సందర్భంగా ట్యాంక్‌బండ్, పరేడ్‌గ్రౌండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ట్యాంక్‌బండ్ పై శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి 12 గంటల వరకు, గన్‌పార్క్ వద్ద ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 10గంటల వరకు, పరేడ్‌గ్రౌండ్ పరిసరాల్లో ఆదివారం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలుంటాయని తెలిపారు. అప్పర్ ట్యాంక్‌బండ్‌పై శనివారం ఉదయం 6 గంటల నుంచి జూన్ 2 రాత్రి 12 గంటల వరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలుంటాయి. నల్లగుట్ట జంక్షన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చేవాహనాలను రాణిగంజ్ వైపునకు మళ్లిస్తారు. రాణిగంజ్ నుంచి నె÷-లకెస్ రోటరీ వైపునకు వచ్చే వాహనాలను మినిస్టర్ రోడ్ వైపునకు మళ్లిస్తారు. వీవీ స్టాచ్యూ వైపు నుంచి నె÷-లకెస్ రోటరీ వైపునకు వచ్చే వాహనాలను నల్లగుట్ట వైపు నకు పంపుతారు. పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వైపునుంచి వచ్చేవాహనాలను రవీంద్రభారతి వైపునకు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ వైపునుంచి వచ్చే వాహనాలను తెలుగుతల్లి ÷÷-లఓల్గ÷వర్ మీదుగా స్టీల్‌బ్రిడ్జి వైపున కు పంపుతారు. లిబర్టీ, బషీర్‌బాగ్ వైపునుంచి వచ్చేవాహనాలను అంబేద్కర్ విగ్రహం నుంచి తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వైపునకు మళ్లిస్తారు. బండమైసమ్మ క్రాస్‌రోడ్ నుంచి వచ్చేవాహనాలను ఇందిరాపార్క్ వైపునకు పంపుతారు. కవాడిగూడ వైపునుంచి వచ్చేవాహనాలను బైబిల్ హౌస్, డీబీఆర్ మిల్స్ వైపునకు పంపుతారు. సైఫాబాద్ పాత పోలీస్‌స్టేషన్, రవీంద్రభారతి జంక్షన్ నుంచి వచ్చే వాహనాలను నాంపల్లి టి జంక్షన్ వైపు అనుమతించరు. నాంపల్లి టి జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలను ఏఆర్ పెట్రోల్ పంప్ మీదుగా బీజేఆర్ విగ్రహం వైపునకు పంపుతారు. రవీంద్రభారతి, ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్‌ల వద్ద భారీగా ట్రాఫిక్ ఉండే అవకాశముంది. బేగంపేట వైపునుంచి సికింద్రాబాద్ వైపునకు వచ్చేవాహనాలను సీటీఓ, టివోలీ, వైఎంసీఏ, సంగీత్ క్రాస్‌రోడ్స్ వైపునకు పంపుతారు. బేగంపేట నుంచి కార్ఖానా వైపునకు వెళ్లే వాహనాలను పాట్నీ, వైఎంసీఏ వైపునకు మళ్లిస్తారు. ఆర్‌పీ రోడ్ వైపునుంచి తిరుమలగిరి వైపు వెళ్లే వాహనాలను ప్యాట్నీ, క్లాక్ టవర్, వైఎంసీఏ వైపు పంపుతారు. సంగీత్ నుంచి బేగంపేట వైపునకు వచ్చేవాహనాలను క్లాక్ టవర్, ప్యారడైజ్ మీదుగా రసూల్‌పురా దారికి పంపుతారు. ఆలుగడ్డబావి వైపు నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి వైపు వెళ్లేవాహనాలను సీటీఓ, రాణిగంజ్ వైపునకు పంపుతారు. బోయిపల్లి వైపు నుంచి తివోలీ వైపు వచ్చే వాహనాలను సీటీఓ వైపునకు పంపుతారు. కార్ఖానా, జేబీఎస్, తిరుమలగిరి వైపు నుంచి ప్యాట్నీ వైపునకు వెళ్లే వాహనాలను స్వీకార్ ఉపకార్, వైఎంసీఏ, క్లాక్‌టవర్ వైపునకు పంపుతారు. తివోలి క్రాస్‌రోడ్స్, ఎ÷-లాజా క్రాస్‌రోడ్స్ నుంచి పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లే దారిని మూసివేస్తారు. ఆయా రూట్లలో ప్రయాణించే వాహనదారు లు ఈ ఆంక్షలను దృష్టిలో ఉంచుకొని, ప్రత్యామ్నాయ మార్గా ల్లో ప్రయాణించి రద్దీని నివారించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై

# అటకెక్కించే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరగకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నాయని తెలిపారు. భారీ ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కారకులు కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులిచ్చి విచారిస్తే రాష్ట్ర దర్యాప్తు సంస్థల విశ్వసనీయత పెరిగేదన్నారు. ఆ పని చేయకపోవడంవల్లే సీబీఐ విచారణ కోరుతున్నామన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత తీవ్రమైన నేరమన్నారు. ప్రజాప్రతినిధులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రసాదించిన హక్కులను కూడా ఫోన్ ట్యాపింగ్ తో కాలరాశారన్నారు. భార్యాభర్తలు మాట్లాడుకునే అంశాలను కూడా ట్యాపింగ్ చేసి వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడ్డారన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వ్యాపారులు, బిల్డర్లు, పారిశ్రామికవేత్తలుసహా పలువురు సెలబ్రిటీలను బెదిరించి డబ్బులు వసూలు చేయడంతోపాటు తమ అవసరాలను తీర్చుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కోసం విదేశాల నుండి ప్రత్యేకంగా పరికరాలు తెప్పించారన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయాక ఫోన్ ట్యాపింగ్ పరికరాల ధ్వంసం పేరుతో దేశ భద్రతకు, ఉగ్రవాదులకు సంబంధించిన కీలకమైన సమాచార డేటాను కూడా ధ్వంసం చేశారన్నారు. వ్యాపార సంస్థలు ప్రతిపక్షాలకు విరాళాలు ఇవ్వకుండా ఫోన్ ట్యాపింగ్ ను వాడుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నా ఎందుకు స్వదేశానికి రప్పించలేకపోయారన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై వాస్తవాలు నిగ్గు తేలాలంటే సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు జోక్యం అనివార్యం అన్నారు. మీరే సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాయండన్నారు. రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా గత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రతిపక్షాలపై సైబర్ దాడికి కారకుడైన మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ లకు నోటీసులిచ్చి విచారణ జరిపి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగ హక్కులనే ఉల్లంఘించిన కేసీఆర్ ను, కేటీఆర్ లు ఎమ్మెల్యే పదవులకు అనర్హులు అని తెలిపారు. తెలంగాణ శాసనసభా నాయకుడిగా ఉన్న మీరు కేసీఆర్, కేటీఆర్ లను అనర్హులుగా ప్రకటించే విషయంపై స్పీకర్ కు లేఖ రాయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించాలని అప్పుడు, ఇప్పుడు తమ పార్టీ పోరాడుతునే ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంగనర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర చిహ్నంలో అమరవీరుల స్థూపం ఉండటం మంచిదని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి అభిప్రాయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ వేదికగా శుక్రవారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... ఉద్యమంలో అసువులు బాసిన అమరులు, ఉద్యమకారులకు ధన్యవాదాలు తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీని తెలంగాణ ఉత్సవాలకు ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీజేపీ నాయకులకు ఎందుకు ఆహ్వానం ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాట సోనియా వెనక్కి



తీసుకోవడం వల్లే ఆత్మహత్యలు జరిగాయన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌ను వెతికి మరి ఆహ్వానం ఇచ్చి ప్రేమ ఒలకబోసిన రేవంత్‌కు , తెలంగాణకు మద్దతిచ్చిన బీజేపీని ఎందుకు వేడుకలకు పిలవడం లేదని నిలదీశారు. సోనియా, కేసీఆర్ ఒకే వేదిక పంచుకునేలా రేవంత్ ఎత్తుగడ వేశారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌లో బయటపడేందుకు కేసీఆర్ , కాంగ్రెస్‌ను అన్ని రకాలా లోబరుచుకున్నారని ఆరోపించారు. ఈ కేసు విషయంలో కేసీఆర్‌కి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో అధికారులు కేసీఆర్ పేరు చెప్పారని.. మరీ ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. కాళేశ్వరం కేసు, ఫోన్ ట్యాపింగ్?పై రేవంత్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అందుకే ఈ కేసుల దర్యాప్తు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. కేంద్రం దర్యాప్తు చేస్తే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ఎలా జరిగిందో చూశారని అన్నారు. ఏఐసీసీకి తెలంగాణ ఒక ఏటీఎంగా మారిందని విమర్శించారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాలను నిర్వీర్యం చేసిన మూర్ఖుడు కేసీఆర్ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో అందరి బతుకులను కేసీఆర్ నిర్వీర్యం చేశారని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారని చెప్పారు. అంతా ఒకే కుటుంబానికి చెందినవారని వెల్లడించారు. మృతులను వెంకటేశ్ (కారు డ్రైవర్), భార్య పుష్ప (35), తల్లి లత (55), వెంకటేశ్ చె÷-లలెలు కుమారుడు ఆదిత్య (6)గా గుర్తించారు. అతివేగం, నిద్రమత్తు కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎర్రవల్లి చౌరస్తాలోని పెట్రోల్ పంపు దగ్గర జాతీయ రహదారిపై శనివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతి వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం లారీని ఢీ కొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అలాగే క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## జానా, కెకెలతో పొన్నం భేటీ

మొదటిపేజీ తరువాయి..

ముఖ్య అతిథిగా సోనియా గాంధీ రానున్నారు. ఆవిర్భావ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మరో వైపు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## అంధకారంలో పరిగి ప్రజలు..

- అసలే ఎండలు మండిపోతున్నాయి, ఆపై విచ్చల విడిగా కరెంట్ కోతలు.
- అయినా జెన్కో అధికారుల స్పందన కరువు ..
- నరకయాతన లో పరిగి పట్టణ ప్రజలు..

**పరిగి, జూన్ 01: (ప్రజా జ్యోతి)**
పరిగి పట్టణంలో వేళ కానీ వేళలో గంటల తరబడి కరెంట్ కోతల కారణంగా సామాన్య ప్రజలు అలాగే హాస్పిటల్స్ లో ఉన్న రోగులు చాల ఇబ్బంధులకు గురవుతున్నారు అని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని అన్నారు. పరిగి పట్టణంలో శనివారం సాయంత్రం కురిసిన కొద్ది పాటి వర్షానికే సాయంత్రం 4 నుండి అర్ధరాత్రి వరకు కరెంట్ లేక పట్టణ వాసులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చే జనాలు మరియు రోగులు చాల నరకయాతన అనుభవించారు. సంబంధిత శాఖ అధికారులను సంప్రదించడానికి ప్రజలు ప్రయత్నించగా వారి మెబైల్ ఫోన్లు ఎప్పుడూ అందుబాటులో ఉండవు అని వాపోయారు. గంటల తరబడి కరెంట్ కోతలు విధిస్తున్నప్పుడు కనీసం పేపర్ స్టేట్మెంట్ లేదా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా డిఈ , ఏఈ స్పందించి సమస్యను గుర్తించి వెంటనే మరమత్తులు చేయించాలి అని అన్నారు. చాలాసార్లు జేన్కో ఏఈ , లైన్మెన్ల పై హ్యూమన్ రైట్స్ ఆఫీస్ లో ప్రజలు కంప్లయింట్ ఇవ్వడం జరిగిందని, త్వరలో మా కమిటీ తరపున సంబంధిత శాఖ ఉన్నత అధికారులను సంప్రదించి వారిపై తగు చర్యలు తీసుకొనే విధంగా చూస్తాము అని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేని అన్నారు.

## కష్టపడితే కాంగ్రెస్ లో సముచిత స్థానం

**ప్రజల సంక్షేమ మే కాంగ్రెస్ లక్ష్యం**
**మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకల్లో ఆవుల రాజిరెడ్డి**

**కొల్చారం ప్రజాజ్యోతి :** కష్టపడి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి అవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం నాడు ఎస్విజి గెస్ట్ హౌస్ ఏడుపాయల్లో జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకలకు పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ,జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి,చింతల కరుణాకర్ రెడ్డి,మండల గౌడ సంఘం





అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజినీ ), ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు మరెల్లి అనిల్ ,రవీందర్ రెడ్డి లు హాజరై కేక్ కట్ చేసి మల్లేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతు ప్రతి కార్యకర్తను గుర్తించి తగిన స్థానం కల్పించేది కేవలం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని పేర్కొన్నారు.అధికారంలో లేకున్నా పార్టీకి పదేళ్ల పాటు జీవం పోసిన మల్లేష్ గౌడ్ కృషి అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవన్నగారి శేఖర్,ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఆశన్న గారి శ్రీశైలం, మాజీ సర్పంచ్ లు మన్నే శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల్ ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం, పోతిరెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి రూప్ల కాంగ్రెస్ నాయకులు,జనార్దన్ రెడ్డి,సంగప్ప, రవీందర్ నాయక్, మహేష్ గౌడ్,విట్టల్ గౌడ్, రవీందర్ గౌడ్, దుర్గేష్ గౌడ్, జయరాం రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహమ్మద్ సమీర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిఘా నీడన..



**మొదటిపేజీ తరువాయి..**
నాలుగు అంచెల భద్రత ఉంటుందని వికాస్‌రాజ్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌంటింగ్ కేంద్రంలో ఉండే ఏజెంట్లు, సిబ్బంది సెల్‌ఫోన్లు వినియోగించేందుకు అనుమతిలేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లవద్దని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర నాలుగంచల భద్రతతో పాటు 144 సెక్షన్ విధించినట్లు వికాస్‌రాజ్ తెలిపారు. ఉదయం 6 గంటలకు, ఏజెంట్లు ..ఉదయం 7 గంటలకల్లా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. పోస్టల్ ? బ్యాలెట్ ను లెక్కించేందుకు 19 కౌంటింగ్ కేంద్రాలు,276 టేబుల్స్ ఏర్పాటు చేశారు. అలాగే 135 స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం తెలంగాణ వ్యాప్తంగా 34 కేంద్రాల్లో కౌంటింగ్ జరుగుతుంది. మూడు చోట్ల 24 రౌండ్లు ఉన్నాయన్నారు. యాకుత్‌పుర, చొప్పదండి, దేవరకొండలో 24 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవుతుందన్నారు. ఆర్మూర్ , భద్రాచలం, అశ్వారావుపేటలో 13 రౌండ్లు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలలోపు కౌంటింగ్ పూర్తిఅయ్యే అవకాశం ఉందని వికాస్‌రాజ్ తెలిపారు. సర్వీసు ఓటర్ల కోసం కేటాయించిన ఇటిపిబి ఓట్ల లెక్కింపు కూడా, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాల్లోనే నిర్వహిస్తారు. వీటికోసం వేరేగా టేబుళ్లను ఏర్పాటు చేశారు. వివి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు కోసం ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోనే ప్రత్యేక క్యాబిన్‌లను ఏర్పాటు చేశారు. ఫలితాలను ప్రకటించడానికి ప్రతీ లెక్కింపు కేంద్రంలో బోర్డులను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలవద్ద నాలుగంచెల భద్రతా వ్యవస్థను, బారికేడింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతీచోటా తనిఖీలు నిర్వహిస్తారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 276 టేబుళ్లు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు, 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని తెలిపారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో, అత్యల్పంగా 13 రౌండ్లలో లెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో 2,400 మందికి పైగా మైక్రో అబ్జర్వర్లు ఉంటారని వికాస్‌రాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10వేల మంది సిబ్బంది పాల్గొంటారని వివరించారు. లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ కోసం హైదరాబాద్ జిల్లా పరిధిలో అన్ని సిద్ధం చేశామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ తెలిపారు. హైదరాబాద్ , సికింద్రబాద్ పార్లమెంట్ పరిధిలో మొత్తం 16 కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతి లేదని తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో 13 ప్రాంతాల్లో 16 హాల్స్‌లో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశామని రొనాల్డ్ రాస్ అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిజాం కాలేజీలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో 3 చోట్ల పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని చెప్పారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో 14 టేబుళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో 20 టేబుళ్లు, యాకుత్‌పురాలో 24 రౌండ్లలో, చార్మినార్ నియోజకవర్గంలో 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఇక కంటోన్మెంట్ ఉపఎన్నిక ఓట్లను 17 రౌండ్లలో లెక్కిస్తామని చెప్పారు. ప్రతి రౌండ్‌కు 30 నిమిషాల సమయం పడుతుందన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఐదు వీవీ ప్యాట్ల స్లిప్పులను లెక్కిస్తామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక అబ్జర్వర్ ఉంటారని చెప్పారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఎన్‌కోర్‌లో డేటా నమోదుచేస్తారన్నారు. కౌంటింగ్ సిబ్బందికి మే 26 నాటికే శిక్షణ పూర్తయిందని తెలిపారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని 8 గంటల కంటే ముందు పార్టీల ఎజెంట్ల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ లు ఓపెన్ చేస్తామని వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ నాంపల్లి, సికింద్రాబాద్, ఉస్మానియా యూనివర్సిటీలలో ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో 14 టేబుల్స్ ఉంటే జూబ్లీహిల్స్ లో మాత్రం 20 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. తొలిఫలితం చార్మినార్ వచ్చే అవకాశం ఉందని మధ్యాహ్నం మూడు గంటల వరకు పూర్తి ఫలితాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కు 17 రౌండ్లు ఉంటాయని 12వందల మంది సిబ్బందిని కేవలం కౌంటింగ్ కు వాడుతున్నామని చెప్పారు. ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్‌కు అబ్జర్వర్లు ఉంటారని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి మే 26 నాటికే శిక్షణ పూర్తయిందని రొనాల్డ్‌రాస్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అబ్జర్వర్ ఉంటారని తెలిపారు.ప్రతి కౌంటింగ్ కేంద్రంలో మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.హైదరాబాద్‌లోని 13 ప్రాంతాల్లో 16 హాల్స్‌లో ఓట్ల లెక్కింపు ఉంటుంది. 3 చోట్ల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుంది. ప్రతి కౌంటింగ్ హాల్‌లో 14 టేబుళ్లు ఏర్పాటు చేశాం. జూబ్లీహిల్స్‌లో అత్యధికంగా 20 టేబుళ్లు ఉంటాయి. యాకుత్‌పురాలో అత్యధికంగా 24 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ఉంటుంది. చార్మినార్ నియోజకవర్గంలో 15 రౌండ్లలో, కంటోన్మెంట్ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు 17 రౌండ్లలో జరుగుతుంది. ప్రతి రౌండ్‌కు 30 నిమిషాల సమయం పడుతుంది. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 5 వీవీ ప్యాట్ల స్లిప్పులు లెక్కిస్తామని రొనాల్డ్‌రాస్ తెలిపారు.

## అడగడుగునా అవమానాలకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర ఏర్పాటుతో అగ్రగామిగా నిలిపిన మహా దార్శనికుడు కెసిఆర్ :ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ జూన్ 1(ప్రజా జ్యోతి )**
మలిదశ తెలంగాణ ఉద్యమం, బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు దశాబ్ది వేడుకల ముగింపు ఉత్సవాల్లో భాగంగా నేడు గన్ పార్క్ నుంచి ట్యాంక్ బండ్ వద్దగల అమర జ్యోతి వరకు బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చేపట్టనున్న కొవ్వొత్తుల ర్యాలీకి మద్దతుగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుగారు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లోని మున్సిపల్ గ్రౌండ్ నుంచి చేపట్టిన ర్యాలీని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుగారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల్లో అడుగడుగునా వివక్షకు గురై ఆదరణకు నోచుకోని తెలంగాణ ప్రాంతాన్ని బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ వారి ఆమరణ నిరాహార దీక్షతో కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అమరుల త్యాగాలపై ఏర్పడి స్వరాష్ట్ర ఏర్పాటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని నమ్మి ప్రజల్లో నిత్యం చైతన్యాన్ని నింపుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనివార్యమని కేంద్రమే భావించేలా రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసిన మహా నాయకుడు మన కేసీఆర్ అన్నారు. ఇది ఏ ఒక్కరి బిక్ష కాదని నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని అన్నారు. అట్లా కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలో ఎంతో ముందు చూపుతో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు వంటి పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చి దేశ తలసరి ఆదాయాన్ని మించిన అభివృద్ధితో తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని మరిచి బిఆర్ఎస్ పార్టీ నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకొని అభివృద్ధిలో అగ్ర ప్రధాన ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న ఘనత రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికే దక్కిందన్నారు.
ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటి తెలంగాణ రాష్ట్ర సాధనలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు, పెన్ డౌన్, సకలజనుల సమ్మె, సాగరహారం కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ జై తెలంగాణ నినాదాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.



# కుటుంబ కలహాలతో ఫ్యాన్‌కు ఉరేసుకొని డ్రైవర్ మృతి




**మల్కాజిగిరి, జూన్ 1, (ప్రజాజ్యోతి):** కుటుంబ కలహాలు కారణంగా ఫ్యాన్ కు ఉరేసుకొని ఓ డ్రైవర్ మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివ రాలిలా ఉ న్నాయి.నల్గొండ జిల్లా చిట్యాల మండలానికి చెందిన పల్లెబోయిన ఐలయ్య యాదవ్ (40) డ్రైవర్ గా పని చేస్తూ, గత సంవత్సరం కాలంగా మల్కాజిగిరి పోలీస్ స్టేష న్ పరిధిలోని ఎస్పీనగర్ లో నివాసం ఉంటున్నా డు. ఆయనకు భార్య మల్లెబోయిన జయ,పవన్ అనే (9) ఏళ్ల ఒక కుమా రుడు ఉన్నాడు. అయితే కుటుంబంలో భార్య భర్త ల నడుమ ఉన్న గొడవల కారణంగా వారిరువురు వేరు వేరుగా నివాసం ఉ ంటున్నారు. భార్య తన ఊరిలో ఉ ంటుండగా, ఐలయ్య ఎస్ పీ నగర్ లో ఉంటున్నాడు.ఈ క్రమం లో ఐలయ్య తాడుతో ఫ్యాన్ కు ఉరేసుకొని మర ణించాడు. శనివారం ఇంటి యజమాని శ్రీధర్, ఐలయ్య గది నుంచి దుర్వాసన రావడంతో పోలీసులకి , చుట్టుపక్కల వాళ్లకి సమాచారం ఇచ్చా రు. వెళ్లి తలుపు తీసి చూడగా మల్లెబోయిన ఐలయ్య తాడుతో ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపిం చాడు. మృతుని భార్య జయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలిం చారు.

## గాజులరామారంలో లలిత 100

# పడకల మల్టీ ఫెసిలిటింగ్ హాస్పిటల్ ప్రారంభం

– రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

– రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సి దామోదర రాజనర్సింహ






**కుత్బుల్లాపూర్ జూన్ 1(ప్రజా జ్యోతి )** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ లలిత ఆస్పత్రి వర్గాలకు సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి మహాదేవపురంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, జంట సర్కిళ్ల కార్పొరేటర్లు రావుల శేషగిరి,కొలుకుల జగన్,మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి,టీపీసీసీ ప్రతినిధి సొంటిరెడ్డి పున్నారెడ్డి,జంట నగరాల వై.ఎఫ్.సి.ఏ. అధ్యక్షులు దంపబోయిన శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జి భీమ్ భరత్,ఆస్పత్రి చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి గుర్రాల, డైరెక్టర్ల బృందం తో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్బంగా మంత్రి దామోదర రాజానర్సింహా మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలానే లక్ష్యంతో లలిత హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో ఇంత పెద్ద ఆసుపత్రి ప్రారంభించడం ఎంతో సంతోషకరం అన్నారు... పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యాన్ని ఆందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.అనంతరం లలిత ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి గుర్రాల మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్షను లేకుండా పేద ప్రజలకు,రోగులకు సకాలంలో మెరుగైన వైద్యాన్ని అందించాలానే లక్ష్యంతోనే ఈ ప్రాంతంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్ ను ప్రారంభించామని తెలిపారు.. తమకు స్థానిక నాయకులు ప్రజలంతా సహకరించాలని కోరారు.హాస్పిటల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కస్తూరి బాలరాజ్,విజయ్ రామిరెడ్డి, అడ్వకెట్ యస్.కమలాకర్, తెలంగాణ సాయి,దరువు అంజన్న,సిద్దనోళ్ల సంజీవరెడ్డి, లలిత హాస్పిటల్ సీఈఓ. హరీష్ రెడ్డి,ఎండీ వై.యాదగిరి రెడ్డి,కో ఆర్డినేటర్ పట్నాల జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ ఉద్యమకారుడు జర్నలిస్ట్ కృష్ణకు దశాబ్ది ఉత్సవాల ఆహ్వానం



**జగదేవ్ పూర్, జూన్ 1(ప్రజాజ్యోతి):** ఆదివారం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు రావాలని తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ కృష్ణ ఆహ్వానం అందింది. ఈ మెరకు జిల్లాకు చెందిన ఉద్యమకారులకు కలెక్టరేట్ నుంచి ఆహ్వాన పత్రాలతో పాటు ఒక్కొక్కరికి ఫోన్ చేసి ఆహ్వానించారు. జిల్లా నుండి మొత్తం 65 మంది ఉద్యమకారులను గుర్తించగా జగదేవ్‌కు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ కృష్ణ కు కూడా ఆహ్వాన పత్రిక అందజేశారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉ త్సవాలను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉ ద్యమకారులను ఈ వేడుకలకు ఆహ్వానించాలని భావించింది రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఉద్యమకారులను గుర్తించి లిస్టు సిద్ధం చేశారు ఉద్యమకారులందరికి ఆహ్వాన పత్రాలు అందజేయడంతో పాటు కలెక్టరేట్ నుండి ఫోన్ చేసి ఉత్సవాలకు రావలసిందిగా ఆహ్వానించారు సిద్దిపేట నుండి ప్రత్యేక వాహనంలో ఉత్సవాలకు తీసుకుపోవడానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి





**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** కొండపాక మండలం దుద్దెడ ఆది పెరమాండ్ల హనుమాన్ దేవాలయంలో శనివారం వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. శనివారం ఉదయం 3 గంటలకు హెూమం కార్యక్రమం వేద మంత్రాల మధ్య ప్రారంభమై, అనంతరం స్వామివారికి చందనము జరిపారు.ఆ తర్వాత 5గంటలకు హనుమాన్ స్వాములకు మాలవిరమణ బ్రాహ్మణులచే కార్యక్రమం చేపట్టారు.తదనంతరం వందలాది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైదిక నిర్వహణ కార్యక్రమాలన్ని భవానంద శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో దుద్దెడ సేవా సమితి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో ఆధ్యాత్మిక శుభ

– ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

– తరలివచ్చిన భక్తులు మాల విరమణ





**రాయపోల్ జూన్ 1 (ప్రజా జ్యోతి)** చుట్టూ అడవి.. మధ్యలోని హనుమాన్ దేవాలయం. ప్రకృతి వన్నెల్లో వెలుగొందిన ఆంజనేయ స్వామి. వివిధ గ్రామాల స్వాములు పెద్ద సంఖ్యలో వచ్చి మాలవిరమణ చేశారు. ఆలయ వ్యవస్థాపకులు గిరీష్ రెడ్డి దంపతులు. ఉదయం ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు. యజ్ఞం నిర్వహించారు. తర్వాత హనుమాన్ దీక్ష పరులు మాల విరమణ చేశారు. భక్తుల కొంగుబంగారంగా విరజిల్లే శ్రీ సీతారాంపల్లి గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు. ఆంజనేయ స్వామి బిక్షాపారులు పెద్ద సంఖ్యలో రావడంతో శ్రీ సీతారాంపల్లి దేవస్థానం జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిపోయింది. ఆంజనేయ స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్య లో తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వ్యవస్థాపకులు గిరీష్ రెడ్డి మాట్లాడు శ్రీ సీతారాంపల్లి హనుమాన్ దేవాలయంలో ఈరోజు యజ్ఞం నిర్వహించి హనుమాన్ దీక్ష తీసుకున్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఏటా ఇక్కడ హనుమాన్ జయంతి ఉత్సవాలు ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులు పెద్ద సంఖ్య తెలుగు వచ్చి మాలవీరమైన చేయడం ఎంతో హర్షిని శతక విషయం అన్నారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గిరి స్టడీ పేర్కొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులు

- పట్టించుకోని అధికారులు




**రాయపోల్ 1 (ప్రజా జ్యోతి):** ఎలాంటి అనుమతులు లేకుండానే ఎవరి ఇష్టానుసారం వారే యదేచ్ఛగా మట్టిని తరలిస్తూ సహజ వనరులను విధ్వంసం చేస్తూ పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నారు. చెరువులు, కుంటలలో ఇష్టారీతిగా పెద్ద పెద్ద గుంతలు తీసి మనుషులు, పశువుల మరణాలకు కారణమవుతున్నారు. చెరువులు కానీ కుంటలలో మట్టి తరలించాలంటే రెవెన్యూ శాఖ, నీటి పారుదల శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకొని వారి అవసరానికి నిమిత్తం మాత్రమే మట్టిని తరలించాలి. కానీ ఎవరి అనుమతి లేకుండానే పెద్ద పెద్ద టిప్పర్ లాంటి భారీ వాహనాలు హిటాచి, ప్రోక్లైన్ లతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఇలా వాల్టా చట్టం నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలించడం చట్టరీత్యా నేరం అయినప్పటికీ, ఎవరు కూడా పాటించడం లేదు.నిబంధనలకు విరుద్ధంగా భూ కాలుష్యం వనరుల విధ్వంసానికి పాల్పడుతున్నారు. రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మామిడికుంట నుంచి గత మూడు నాలుగు రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండానే టిప్పర్ల సహాయంతో మట్టిని తరలిస్తున్నారు. మట్టిని గ్రామంలోని రైతులతో పాటు గజ్వేల్ కి తరలించడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి, మట్టి తరలించే వాహనాలను అడ్డుకున్నారు. గ్రామస్తులు ఎవరి అనుమతులు లేకుండా గజ్వేల్ కి మట్టిని ఎలా తరలిస్తారని వాహనదారులను నిలదీశారు. సంఘటన స్థలానికి చేరుకున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ హిటాచి, టిప్పర్ వాహనాలు పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడ మట్టిని తరలిస్తున్న రామకృష్ణ ఎవరి అనుమతితో మట్టి తరలిస్తున్నారని టిప్పర్ల సహాయముతో పెద్ద మొత్తంలో మట్టిని తరలించడం వాల్టా చట్టానికి విరుద్ధం మీకు ఎవరి అనుమతి ఇచ్చారు..?? అనుమతి లేకుండా ఎలా మట్టిని తరలిస్తారని ప్రశ్నించారు. అట్టి వాహనాలను రాయ-పోల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాల్టా చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించినందుకు చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయన్నారు. ఇదే విషయంపై రాయపోల్ తహసిల్దార్ దివ్యను వివరణ కోరగా మండల పరిధిలో ఎవరైనా సరే అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయి అన్నారు. కొత్తపల్లి గ్రామంలో మామిడికుంట నుంచి మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందని వాల్టా చట్టం ప్రకారం ఆ వాహనాల పై చర్యలు తీసుకోబడతాయన్నారు.

# క్యాన్సర్ రోగులు సానుకూల దృక్పథంతో ఉండాలి

అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి




**శేరిలింగంపల్లి,జూన్ 01 (ప్రజాజ్యోతి):** క్యాన్సర్ రోగులు సానుకూల దృక్పథంతో ఉండాలని అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి తెలిపారు. అపోలో క్యాన్సర్ సెంటర్స్ (హైదరాబాద్), క్యూర్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో క్యాన్సర్ సెంటర్స్‌లో ప్రపంచ క్యాన్సర్ సర్వైవర్స్ డే నిర్వహించారు. ఆసుపత్రి లాబీలో కేర్‌టేకర్‌లు, క్యాన్సర్ నుంచి బయటపడిన వారు 'విక్టరీ బెల్' ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రోగులతో నా ప్రయాణంలో ఎంతో మందిని చూశానన్నారు. వాళ్లకు ధైర్యమే కొండంత అండ అన్నారు. ఇది నేను ప్రత్యక్షంగా చూశానన్నారు. ధైర్యమే ముందుకు నడిపిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మానవ చైతన్యానికి నిదర్శనమన్నారు.క్యాన్సర్‌తో జీవనం సాగిస్తున్న వారిన అభినందించడం, గౌరవించడం,మద్దతు ఇవ్వడం దీని లక్ష్యమన్నారు. ఇది చికిత్సలో ఉన్న వారికి కూడా స్ఫూర్తినిస్తుందన్నారు. విక్టరీ బెల్ నమ్మకం, విజయానికి చిహ్నంగా నిలబడుతుందన్నారు. క్యాన్సర్‌ను అధిగమించవచ్చని ఇది గుర్తు చేస్తుందన్నారు. సంరక్షకులు, రోగులు అందరికి వందనాలు తెలియజేస్తున్నామని చెప్పారు. క్యాన్సర్‌తో పోరాడడంలో మీ ధైర్యసాహసాలు ఎందరికో స్ఫూర్తిని ఇస్తూ ఉంటాయన్నారు. అపోలో క్యాన్సర్ సెంటర్స్, హైదరాబాద్ గురించి అపోలో క్యాన్సర్ సెంటర్, హైదరాబాద్ దేశంలోనే మొట్టమొదటి సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఆసుపత్రి. ఇది ఎక్సలెన్స్ అనే నాలుగు స్తంభాల హాల్‌మార్క్ చుట్టూ తిరుగుతుంది. క్లినికల్ ఎక్సలెన్స్ ప్రపంచంలోని అత్యుత్తమమైన వాటితో బెంచ్‌మార్క్ ఫలితాలను అందిస్తుంది. లేటెస్ట్ టెక్నాలజీ, టోమోథెరపీ, ట్రూబీమ్, నోవాలిస్ టీఎక్స్, పెట్-సీటీ స్కాన్, వేరియన్ బ్రాచిథెరపీ, రోబోటిక్ సర్జరీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్ మొదలైనవి. ఆంకాలజిస్ట్‌లు అన్ని సమయాలలో అత్యున్నత ప్రమాణాలతో సంరక్షణను అందించడంలో సహాయపడతాయి. టెండర్ లవింగ్ కేర్, సంరక్షణ నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుంది. అపోలో కుటుంబం 'టెండర్ లవింగ్ కేర్'ని తన సార్వత్రిక మంత్రంగా మార్చుకుంది. సరసమైన ఖర్చుతో రోగికి సంతృప్తిని అందించే ప్రత్యేకమైన 'అపోలో వే'తో తక్కువ ఖర్చుతో కూడిన సంరక్షణ అందించబడుతుంది. హైదరాబాద్‌లోని అపోలో క్యాన్సర్ హాస్పిటల్స్‌లో క్యాన్సర్‌లను నయం చేస్తున్నారు.

# ప్రమాదకరమైన జిలిటన్ స్టిక్స్ పట్టివేత

- రూ. 8 లక్షల 74వేల 950 విలువైన పేలుడు పదార్థాలు స్వాధీనం
- నలుగురిని అరెస్టు చేసిన షాద్ నగర్, శంషాబాద్ ఎస్ఓటి పోలీసులు
- కంప్రెషర్ ట్రాక్టర్, 4 స్మార్ట్ ఫోన్స్ తదితర సామాగ్రి సీజ్
- మీడియా సమావేశంలో షాద్ నగర్ "ఏసిపి రంగస్వామి" వెల్లడి



**నందిగామ, జూన్ 01(ప్రజాజ్యోతి)** అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు జిలిటన్ స్టిక్స్ ను రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, శంషాబాద్ ఎస్ఓటి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. రూ. 8 లక్షల 74వేల 950 విలువైన పేలుడు పదార్థాలతో పాటు కంప్రెషర్ ట్రాక్టర్, 4 స్మార్ట్ ఫోన్స్ తదితర సామాగ్రిని సీజ్ చేసినట్టు పోలీసులు వెల్లడించారు. శనివారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి) సీహెచ్ రంగస్వామి మీడియాతో మాట్లాడుతూ.. కేసు వివరాలను వెల్లడించారు. ఫరూక్ నగర్ మండలంలోని కమ్మదనం గ్రామానికి చెందిన ఉరుసు నరసింహ (60), పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల సమీపంలో నివసిస్తున్న ఈశ్వర్ (45), అదేవిధంగా పట్టణానికి చెందిన వురుసు రాజు తదితరులు 490 జిలిటన్ స్టిక్స్ ను నిబంధనలకు వ్యతిరేకంగా తమ వద్ద నిల్వ ఉంచుకున్నారు. వీటి విలువ రూ. 8 లక్షల 74వేల 950 ఉంటుందని ఎసిపి వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్, డిసిపిలు నారాయణరెడ్డి, డి.శ్రీనివాస్, శంషాబాద్ ఎస్ఓటి డిసిపి రాంకుమార్, అడిషనల్ డిసిపి శంషాబాద్ జోన్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో వారి సూచన మేరకు షాద్ నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామి సారథ్యంలో షాద్ నగర్ సిఐ కే. ప్రతాప్ లింగం, శంషాబాద్ ఎస్ఓటి సిఐ సంజయ్ కుమార్ తదితరులు ఆధ్వర్యంలో పోలీసు బృందం చాకచక్యంగా వ్యవహరించి 490 జిలిటీన్ స్టిక్స్‌తో పాటు కంప్రెసర్ ట్రాక్టర్, నాలుగు స్మార్ట్ ఫోన్లు, ఒక వైర్ కట్టర్, ఒక ఎలక్ట్రిక్ టెస్టర్, సామాగ్రిని పట్టుకున్నట్టు ఏసిపి రంగస్వామి తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన జిలిటన్ స్టిక్స్ ఎలాంటి అనుమతులు లేకుండా ఎలాంటి లైసెన్స్ లేకుండా వీటిని నివాస గృహాల మధ్య ఉంచడం, ఎంతో నిషిద్ధమని పేర్కొన్నారు. ఇవి పేలితే ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుతుందని ఏసిపి పేర్కొన్నారు. కమ్మదనం గ్రామానికి చెందిన ఉరుసు నరసింహ, ఈశ్వర్, వురుసు రమేష్, బిల్డింగ్ బ్లాక్స్ కు చెందిన మధుసూదన్ రెడ్డి తదితరులు కలిసి వీటిని అక్రమంగా నిలువ ఉంచారని వారు పేర్కొన్నారు.

**ఇలా దొరికారు..**

బిల్డింగ్ బ్లాక్స్ కు చెందిన యజమాని మధుసూదన్ రెడ్డి ఇలాంటి అనుమతులు లేకుండా ఎలాంటి లైసెన్స్ లేకుండా జిలేటెన్ స్టిక్స్ వాడకానికి వాటిని ఉపయోగించేందుకు తెచ్చారని ఎసిపి పేర్కొన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన సతీష్ వీటిని వారికి ఇచ్చేవాడని భువనగిరి ప్రాంతానికి చెందిన ఐడియల్ ఇండస్ట్రియల్ ఎక్స్ ప్లోజీవ్ లిమిటెడ్ కంపెనీ నుండి వీటిని వారు తీసుకొస్తున్నట్టు పోలీసులు నిర్ధారించారు. బిల్డింగ్ బ్లాక్స్ యజమాని మధుసూదన్ రెడ్డి వీటిని అక్రమంగా తీసుకొచ్చి ఇక్కడ బ్లాస్టింగ్ చేసేందుకు ప్రయత్నించారని ఇందులో భాగంగానే సమాచారం అందడంతో వాటిని శంషాబాద్, షాద్ నగర్ పోలీసులు కలిసి వీటిని పట్టుకున్నారని పేర్కొన్నారు. ఐడియల్ ఇండస్ట్రియల్ ఎక్స్ ప్లోజీవ్ లిమిటెడ్ భువనగిరి ప్రాంతంలోని చిట్యాలకు చెందిన మేనేజర్ పి. నరేందర్ రెడ్డి అదేవిధంగా మధుసూదన్ రెడ్డి పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం అదుపులో నరసింహ, ఈశ్వర్, రాజు, రమేష్ ఉన్నారని వారిని విచారిస్తున్నట్లు ఏసిపి రంగస్వామి తెలిపారు. పరారీలో ఉన్న వారిలో బిల్డింగ్ బ్లాక్స్ యజమాని మధుసూదన్ రెడ్డి కంపెనీ మేనేజర్ నరేందర్ రెడ్డి సతీష్ ఉన్నట్టు ఏసీపీ తెలిపారు. షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 421/2024 ప్రకారం 4 అండ్ 5 ఆఫ్ ఎక్స్ ప్లోజీవ్ యాక్ట్ 1908 ఆఫ్ షాద్ నగర్ కింద కేసు బుక్ చేసినట్టు తెలిపారు. శంషాబాద్ ఎస్ఓటి సీఐ సంజయ్ కుమార్, స్థానిక సిఐ ప్రతాప్ లింగం తదితరులు చాకచక్యంగా కేసులో వ్యవహరించినట్టు తెలిపారు. జిలిటన్ స్టిక్స్ పట్టివేతలో పాల్గొన్న పోలీసు సిబ్బంది ఎస్సైలు శ్రీకాంత్, తరుణ్, హెడ్ కానిస్టేబుల్స్ వెంకటరమణ, సోమ్లా నాయక్, ప్రభాకర్ రెడ్డి, కానిస్టేబుల్స్ సత్యనారాయణ, జాన్సన్, వంశీకృష్ణ, రాధాకృష్ణ, రవికుమార్, రాజశేఖర్, ఆంజనేయులు, విజయ నర్సింగ్ తదితరులను ఎసిపి రంగస్వామి అభినందించారు.

# అమ్మాయిల చదువు అవనికే అందం

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్




**కూకట్ పల్లి, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** అమ్మాయిల చదువు అవనికే అందమని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ప్రాంతానికి చెందిన ఎస్ మురళీకృష్ణ కుమార్తె ఛార్మిక షంషీగూడ ప్రభుత్వ పాఠశాలలోచదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్ గా నిలిచినందున శనివారం ఆయన శాలువాతో సన్మానం చేసి నగదు ప్రోత్సాకాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అమ్మాయిల చదువుల శాతం పెంచడం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ బేటి బచావో, బేటి పడావో అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేద కుటుంబానికి చెందిన చార్మిక అరకొర వసతులతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివి మెరిట్ సాధించడం తల్లిదండ్రులకు గర్వకారణం అన్నారు. పిల్లలందరూ చెడు అలవాట్లకు అలవాటు పడకుండా చదువులలో రాణించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలి అన్నారు. అలాగే భవిష్యత్ లో కూడా డివిజన్ లో ప్రభుత్వ పాఠశాలలో చదివి టాపర్ గా నిలిచే విద్యార్థులందరికీ ప్రోత్సాకాలను అందిస్తామన్నారు.

# ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని 02-06-2024 ఆదివారం నాడు ఉదయం 09:00 గంటలకు శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణలిIN శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చే జరుపబడును కావున డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బస్తీ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, బూత్ కమిటీ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు ప్రతిఒక్కరు తప్పనిసరిగా సకాలంలో విచ్చేసి కార్యక్రమమును విజయవంతం చేయగలరని రాగం నాగేందర్ యాదవ తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయ

**కేశంపేట జూన్ 1 ప్రజా జ్యోతి** కేశంపేట మండల పరిధిలోని లింగం ధన గ్రామానికి చెందిన నాగిళ్ల కరుణమ్మ అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న కేశంపేట మండల జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు అలాగే లింగం ధన మాజీ సర్పంచ్ ఎడమరామిరెడ్డి 3000 రూపాయలు జనరల్ సెక్రెటరీ రాజేందర్ రెడ్డి 5000 రూపాయలు ప్రతాపరెడ్డి 2000 అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు 3000 రూపాయలు మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో నాగిళ్ల భాస్కర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నరసింహ బలరాం రామస్వామి ప్రశాంత్ శ్రీశైలం బాలయ్య పురుషోత్తం వినయ్ కృష్ణ పాల్గొన్నారు.

# విద్య వల్లే సమాజ అభివృద్ధి సాధ్యం

– రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి

– పాఠశాలల బలోపేతం కోసం గ్రామాల్లో పర్యటన

– దాతల సహకారంతో ప్రభుత్వ బడులను అభివృద్ధి అభినందనీయం

– ఉపాధ్యాయుల్ని బోధనేతర విధులకు దూరంగా ఉంచాలి

– వ్యాయామ ఉపాధ్యాయులు ఎండి సాబేర్



**యాచారం, జూన్ 01 (ప్రజాజ్యోతి):** ప్రజలకు మంచి విద్య, ఆరోగ్యం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. ఆకునూరి మురళి బృందం శనివారం మండల పరిధిలోని చింతపట్ల, నల్లవెల్లి తదితర గ్రామాల్లో పర్యటించి పాఠశాలల బలవపేతం కోసం పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందించాలో ఆయా వర్గాల ప్రజలతో చర్చించారు. చింతపట్లలో ప్రభుత్వ బడులను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మన ఊరు మన బడి సంస్థను స్థాపించి దాతల సహకారం తో ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తు వేసవిలోను గ్రామంలోని విధ్యార్థులకు, ఉచిత ఇంగ్లిష్ తరగతులు, వేసవి క్రీడా శిబిరం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. సమాజంలో విద్య వల్లే అభివృద్ధి సాధ్యమని ప్రతి గ్రామంలో విద్యావంతులు ముందుకు రావాలని విద్య అభివృద్ధి ప్రణాళిక సంఘాల ఏర్పాటుతో విద్య అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు జగదీశ్, మల్లేష్, మహేశ్, సాబేర్ మాట్లాడుతు పాఠశాలల్లో ముందుగా మౌళిక వసతులు కల్పించి ఉపాధ్యాయులు స్వేచ్ఛగా తరగతులు బోధించేలా వారిని బోధనేతర విధులకు దూరంగా ఉంచాలని విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. చర్చించిన అన్ని విషయాలను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మురళి అన్నారు. కార్యక్రమంలో ప్రోఫెసర్ లక్ష్మి నారాయణ, ప్రొఫెసర్ పద్మాజషా ,ఎన్ఆర్ఐ నిర్మల, ప్రధానోపాధ్యాయులు జగదీష్, ఉపాద్యాయులు మల్లేష్, మహేశ్, మహ్మద్ సాబేర్, సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# జొన్నల కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

– వట్పల్లి మండలం ఖాదిరాబాద్ పలు ఫెస్టిసైడ్స్ దుకాణాలలో తనికి

**వట్‌పల్లి, జూన్1(ప్రజాజ్యోతి)** శనివారం ఖాదిరాబాద్ గ్రామంలోని జోన్నల కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ వల్లూరి క్రాంతి సందర్శించారు. అక్కడే ఉన్న సిబ్బందితో ఏ విధాంగా కొనుగోలు జరుగుతుంది? రోజు ఎన్ని కింటల్లు తూకం వేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోజు రెండు నుండి మూడు వందల కింటల్లు తూకం చేస్తున్నాం అని సి ఈ వో శ్రీకాంత్ తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్నటువంటి మందుల దుకాణాన్ని సందర్శించి విత్తనాల ధరలను తెలుసుకోని, కోనుగోలు సమయంలో రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, లేని యెడల చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, యం ఆర్ఓ, ఎ.ఓ, ఎఈఓ ప్రమీల, సిఈఓ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

– అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాపిరెడ్డీ నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మే-రకు ఎమ్మెల్యే నివాసం నుండి అమరవీరుల స్థూపం వద్దకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమములో కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, ఎల్లం నాయుడు, సీనియర్ నాయకులు మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, తిరుపతి రావు, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాల నరసయ్య, రవీందర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, స్వామి, వీరన్న, లక్ష్మణ్ మేస్త్రి, బాలశౌరి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా రెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు



**యాచారం, జూన్ 1 (ప్రజాజ్యోతి):** క్లిష్ట పరిస్థితుల్లోనూ, సమయస్ఫూర్తితో స్వామి కార్యం నెరవేర్చగల గొప్ప సమర్థుడు బలవంతుడు ఆంజనేయ స్వామి మాత్రమే ఆని ఆలయ అర్చకులు రాఘవేంద్ర శర్మ, మూడేడ్ల వెంకటరెడ్డి అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నంది వనపర్తి, నందినాథ క్షేత్రంలో ఆయా పరిసర ప్రాంతాల్లో కుల మత రాజకీయ వర్గాలకు అతీతంగా యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. భారీ ఎత్తున ఆంజనేయ స్వామి జండాలతో 200 మంది యువకులు కొమ్మొనిబావి ఆంజనేయస్వామి, బొల్లి గుట్ట తండా ఆంజనేయ స్వామి ఆలయం, కరిద్దోన్ బావి ఆంజనేయ స్వామి ఆలయం, పిల్లిపల్లి ఆంజనేయస్వామి ఆలయం, అయ్యవారిగుడలోని ఆంజనేయ స్వామి ఆలయం, నజ్దిక్ సింగారంలో ఆంజనేయస్వామి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందివనపర్తి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హోమం నిర్వహించి సాయంత్రం అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొండూరి రామనాథం, సంగెం గణేష్, పోలిపల్లి యాదయ్య, నర్ర శ్రీశైలం, కొండపురం శ్రీకాంత్,కొండాపురం లక్ష్మణ్, నిఖిల్ కుమార్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, సంతోష్ కుమార్, కొండూరి అంజయ్య, మాతృ మండలి సభ్యులు రుద్రమ, దీపికారాణి,తదితరులు పాల్గొన్నారు.

# అమరుల తాగ్యా ఫలితామే తెలంగాణ రాష్ట్రము

– స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులందరికి ఘన నివాళులు

– పీర్జాదిగూడ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది వేడుకలు






**మేడిపల్లి జూన్1 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలన్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ సూచనలతో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నగర పరిధిలోని అమర వీరుల స్తూపం వద్ద స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నీళ్ళు, నిధులు, నియామకాలు.. ఈ నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేసింది. కోట్లాది మందిని ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా సాగింది. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో అన్ని వర్గాలవారు పాల్గొన్నారన్నారు. ఎంతోమంది ఈ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని, తెలంగాణ ఉద్యమ అమరవీరులందరికీ, వారి అంకిత భావానికి హృదయపూర్వకంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా,యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు,వెంకన్న,యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి,శంకర్ రావు, నాయకులు జోగి రెడ్డి, మల్లం వెంకట్ గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అడగడుగునా అవమానాలకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని

### స్వరాష్ట్ర ఏర్పాటుతో అగ్రగామిగా నిలిపిన మహా దార్శనికుడు కెసిఆర్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ జూన్ 1(ప్రజా జ్యోతి )** మలిదశ తెలంగాణ ఉద్యమం, బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు దశాబ్ది వేడుకల ముగింపు ఉత్సవాల్లో భాగంగా నేడు గన్ పార్క్ నుంచి ట్యాంక్ బండ్ వద్దగల అమర జ్యోతి వరకు బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చేపట్టనున్న కొవ్వొత్తుల ర్యాలీకి మద్దతుగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుగారు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లోని మున్సిపల్ గ్రౌండ్ నుంచి చేపట్టిన ర్యాలీని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుగారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల్లో అడుగడుగునా వివక్షకు గురై ఆదరణకు నోచుకోని తెలంగాణ ప్రాంతాన్ని బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ వారి ఆమరణ నిరాహార దీక్షతో కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అమరుల త్యాగాలపై ఏర్పడి స్వరాష్ట్ర ఏర్పాటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని నమ్మి ప్రజల్లో నిత్యం చైతన్యాన్ని నింపుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనివార్యమని కేంద్రమే భావించేలా రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసిన మహా నాయకుడు మన కేసీఆర్ అన్నారు. ఇది ఏ ఒక్కరి బిక్ష కాదని నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని అన్నారు. అట్లా కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలో ఎంతో ముందు చూపుతో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు వంటి పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చి దేశ తలసరి ఆదాయాన్ని మించిన అభివృద్ధితో తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని మరిచి బిఆర్ఎస్ పార్టీ నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకొని అభివృద్ధిలో అగ్ర ప్రధాన ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న ఘనత రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటి తెలంగాణ రాష్ట్ర సాధనలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు, పెన్ డౌన్, సకలజనుల సమ్మె, సాగరహారం కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ జై తెలంగాణ నినాదాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

### వెంకటేశ్వర స్వామి వారికి

## స్వర్ణ కిరీటంను బహుకరించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, జూన్01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి స్వర్ణ కిరీటం ను బహుకరించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వారి సతీమణి శ్యామల దేవి, కుమారుడు పృథ్వీ గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి స్వర్ణ కిరీటం ను మా కుటుంబ సభ్యుల మధ్య బహుకరించడం చాలా సంతోషంగా ఉంది అని, స్వామి వారి దయ తో అందరూ సుఖ సంతోషాలతో ఉండలని కోరుకున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్,సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, యశవంత్,వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు సుభాష్ , రాంగోపాల్, నుబ్బారాయుడు, అశోక్, కుమార్,గుప్తా,నాగేశ్వరరావు,శ్రీకాంత్ భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, జూన్ 1, (ప్రజాజ్యోతి):** వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో పెద్ద హనుమాన్ జయంతిని పునస్కరించుకొని శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శ్రీ భక్త ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భక్త ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. హనుమాన్ దేవాలయాలు లేని గ్రామాలు లేవని ఆ స్వామి వారు గ్రామస్తులకు ఎలాంటి కీడు జరగకుండా భూత ప్రేత పిశాచాలను పారదోలే విందగా గ్రామానికి ధైర్యాన్ని కల్పిస్తారు అన్నారు. ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతోత్సవాలు

### – భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం



**శివ్వంపేట ప్రజాజ్యోతిబీ**శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామ శివారులో వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు, హెూమాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు, హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిరికిరిలాడింది,చుట్టుపక్క గ్రామాల నుండి హైదరాబాద్ జంట నగరాల నుండి భక్తులు స్వామివారి దర్శనార్థం భారీగా తరలివచ్చారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ఆలయ ఏఈ సార శ్రీనివాస్,చిన్నగొట్టుముక్కల గ్రామస్తులతో పాటు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,మంతూరి రమేష్ గౌడ్,కొడకంచి నర్సింలు గౌడ్,వీరస్వామి, తదితరులు స్వామివారి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు,

# యదేచ్ఛగా చెట్ల నరికివేత

### పట్టించుకోని అధికారి యంత్రాంగం









**శివ్వంపేట ప్రజాజ్యోతిబీ**ప్రభుత్వాలు ప్రకృతి సంపదను కాపాడడానికి వెయ్యిల కోట్లు ఖర్చు పెడుతూ నర్సరీలు నిర్వహిస్తూ,,,,, చెట్లను పెంచడానికి కృషి చేస్తుంటే,మరోవైపు అవసరమున్న లేకున్నా చెట్లను యదేచ్చగా నరికి వేస్తున్న పట్టించుకోని అధికారులు,శివ్వంపేట మండలం వ్యాప్తంగా పలుచోట్లలో చెట్లను నరికి వేస్తున్న తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం,పెద్ద గొట్టుముక్కల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు చెట్లను నరికేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు

## హనుమాన్ ఆలయాలలో భక్తుల ప్రత్యేక పూజలు

### – చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**శివ్వంపేట ప్రజాజ్యోతిబీ**హనుమాన్ జయంతి సందర్భంగా శివంపేట మండల వ్యాప్తంగా హనుమాన్ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో హనుమాన్ జయంతి పురస్కరించుకుని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు,అనంతరం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ప్రాంగణంలో చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదాన వితరణ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,శ్రీనివాస్ గుప్తా,లాయక్, రాజశేఖర్ గౌడ్,చెన్ననాయక్ మదన్ లాల్,అశోక్,తదితరులు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు